ప్రైవేట్ జెట్‌లకు అనుమతి!

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం కూడా ఈ రాకపోకలు యథావిధిగా కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు.

నెలలో కనీసం 15-20 జెట్‌లు

- బేగంపేట్ విమానాశ్రయంలో ఏటీసీ సేవలతోపాటు ప్రభుత్వ ప్రముఖులు, రక్షణ రంగం, పోలీస్, నాన్-కమర్షియల్ విమానాలకు మాత్రమే అనుమతి ఉంది.
- నగరంలోని పలువురు సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు తరచూ బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి హెలీకాప్టర్లలో ప్రయాణం సాగిస్తున్నారు
- నెలలో కనీసం 15-20 బిజినెస్ జెట్‌లు ఇక్కడినుంచి ప్రయాణం సాగిస్తున్నటు స్థానికులు చెబుతున్నాయి
- అహ్మదాబాద్‌లో విమాన ప్రమాద ఘటన తరువాత కూడా ప్రైవేట్ జెట్‌ల రాకపోకలు కొనసాగాయి.
- బేగంపేట్ నుంచి కమర్షియల్ జెట్‌లు ప్రయాణం సాగించడం కేంద్ర ఏవియేషన్ శాఖ ఆదేశాల ఉల్లంఘన కిందకు వస్తుందని అధికారవర్గాలు చెబుతున్నాయి
- జనావాసాల మధ్య ఉండడంతో ఆహారం కోసం పక్షుల సంచారం కూడా అధికంగా ఉంటుదని, దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కళ్యాణ్ జువెలర్స్ ప్రారంభం

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): నగరంలోని కొంపల్లి, సురభిరామ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణ్ జువెలర్స్ షోరూమ్‌ను శుక్రవారం సినీ నటుడు అక్కినేని నాగార్జున, నటి శ్రీలీలతో కలిసి ప్రారంభించారు. నాగార్జున మాట్లాడుతూ కళ్యాణ్ జువెలర్స్‌కు అంబాసిడర్‌గా ఉండటం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ జువెలర్స్ ఈడీ రమేశ్ కళ్యాణ రమణ్ తదితరులు పాల్గొన్నారు.

గరీబోడికి ఓ న్యాయం.. బడా బాబులకు మరో న్యాయమా ?

రోడ్డు లేకున్నా భవన నిర్మాణానికి అనుమతులు

- నోటీసులిచ్చిన పట్టించుకోవడం లేదు
- సీసీపీని వెంటనే సస్పెండ్ చేయాలి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలోని కాముని చెరువు నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 20: జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ) దుర్మార్గం గరీబోడి ఇల్లు కూలగొట్టండి.. ఉన్నోడిని కాపాడండి అన్నట్టుగా ఉందని, రోడ్డు లేకున్నా భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన సీసీపీని వెంటనే సస్పెండ్ చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్‌లోని కాముని చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కూకట్‌పల్లి మండలంలోని కాముని చెరువు శిఖం భూమిలో గత కాంగ్రెస్ ప్రభుత్వం రాఘవేంద్ర సొసైటీకి పట్టాలు ఇచ్చిందన్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రూ.8.5 కోట్ల నిధులను కేటాయించి సుందరీకరణ పనులను చేపట్టామన్నారు. చెరువు సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనానికి రోడ్డు లేకున్నా జీహెచ్ఎంసీ అనుమతులు జారీ చేసిందని, హౌసింగ్ బోర్డ్ అధికారులు రోడ్డు స్థలం తమదేనంటూ..ఫెన్సింగ్ వేయడానికి ప్రయత్నిస్తే..కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చి ఆపారన్నారు. కానీ స్టేటస్‌కో ఉన్న నిర్మాణ పనులను ఆపడం లేదని, నోటీసులు ఇచ్చిన పట్టించుకోవడంలేదన్నారు. మరోవైపు ముల్లకత్వ చెరువు నుంచి కాముని చెరువు వరకు 52 ఫీట్ల నాలా ఉందని.. ఈ నాలాను 10 ఫీట్లకు పరిమితం చేసి (కబ్జా చేసి) భవన నిర్మాణ పనులు సాగుతున్నాయని జీహెచ్ఎంసీ కమిషనర్ సీసీపీ హౌసింగ్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదన్నారు.

బడా బాబులపై చర్యలెందుకు తీసుకోరు?

కాలనీలు బస్తీల్లో గరీబోడు 30,40 గజాల్లో ఇండ్లు కడితే టౌన్ ప్లానింగ్ అధికారులు కూలగొడతారని.. కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేస్తే తెల్లారే కూలుస్తారని.. బడా బాబులు నిర్మిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. చెరువు శిఖం బఫర్ జోన్ ల పరిధిలో మూడు నాలుగు ఎకరాల స్థలంలో ఆరు, ఏడు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గరీబోడు కడితే సీజ్ చేయడం కూలగొట్టడం చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు బడా బాబులు రోడ్డు లేకున్నా నిర్మాణం చేస్తున్నారని తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని, మున్సిపల్ అధికారులు డబ్బులు ఏమైనా తింటున్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే హోదాలో సీసీపీని కలిసి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. హౌసింగ్ బోర్డ్ కు చెందిన స్థలంలో 40 ఫీట్ల రోడ్డును చూపించి భవన నిర్మాణ అనుమతులు పొందాలని ఈ అనుమతులు ఇచ్చిన సీసీపీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భవన నిర్మాణంపై చర్యలు తీసుకోని పక్షంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. నాలా కబ్జా జరిగితే హెచ్ఎండీఏ చెరువును అభివృద్ధి చేసిన శూన్యమన్నారు. కార్పొరేటర్లు పగడాల శిరీష బాబురావు, సబియా గౌసొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న వరద ముంపు!

(మొదటిపేజీ తరువాయి)

అలుగుల మరమ్మత్తు, మురుగునీటి మళ్లింపు పనులను రూ. 217.33 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి దశల వారీగా చేపట్టింది. 20 ప్రాంతాల్లో చేపట్టిన పనుల్లో 8 చోట్ల పనులు పూర్తయ్యాయి. రెండో దశ పట్టాలెక్కలేదు..దీనికి తోడు ఎస్ఈ లేకపోవడంతో ముంపు ముప్పు నివారణ, వరద నీటిని నిల్వ చేసుకోవాల్సిన చెరువులన్నీ నిండుకుండను తలపిస్తున్నాయి. చెరువుల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా విభాగాన్ని ఏర్పాటు చేశామని ఒక వైపు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేక కబ్జాదారులకు సంబంధిత అధికారులు వంత పాడుతున్నారు. చేతిలో ఉన్న నిధులతో పరిరక్షణ, సుందరీకరణ పనులు చేపట్టి మినీ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాల్సిన అధికారులు గడిచిన 17 నెలలుగా పనులపై పురోగతి చూపించడం లేదు .

చెరువుల అభివృద్ధి పనుల వివరాలు

జోన్	పనులు మొత్తం	పూర్తి చేసినవి	ప్రోగ్రెస్‌లో ఉన్నవి	టెండర్ దశలో
చార్మినార్	2	1	1	0
ఖైరతాబాద్	4	0	4	0
కూకట్‌పల్లి	10	2	8	0
ఎల్బీనగర్	5	1	3	1
సికింద్రాబాద్	1	1	0	0
శేరిలింగంపల్లి	12	5	2	3

జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు	-185
గొలుసు కట్టు చెరువులు	-175
ఐపోలేటెడ్ లేక్స్	-10
చెరువులకు అనుసంధానంగా ఉన్న మేజర్ నాలాలు	- 29

దేహానికి ఆసనం.. ఆరోగ్యానికి సింహాసనం

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి యోగా వైపు మళ్లిస్తే వారి జీవితాలకు వెలుగునిచ్చినవారమవుతాం.

ఆసనాలు చేయొద్దని హెచ్చరించారు

నాకు పాఠశాల దశ నుంచే యోగా మీద అభిరుచి ఉండేది. వృత్తిరీత్యా న్యూట్రిషన్‌నే అయినా కూడా నా వద్దకు అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి యోగా చేయాలంటూ సలహాలు ఇచ్చేదాన్ని. కానీ నేను ట్రైనర్‌గా మారింది మాత్రం నా ప్రసవం తరువాతే. నేను గర్భవతిగా ఉన్న సందర్భంలో మనసు ప్రశాంతత కోసం యోగా చేసేదాన్ని. చాలా మంది ఆసనాలు వేయొద్దని సూచించారు. అయినా కూడా నేడు మానుకోలేదు. అనుమానాలకు తావులేకుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా ప్రసవం జరిగింది. అప్పటి నుంచి నా మీద నాకు మరింత విశ్వాసం పెరిగింది. అందుకే యోగా ట్రైనర్‌గా ప్రయాణం మొదలు పెట్టాను. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో యోగా నేర్పిస్తున్నాను. ఒక న్యూట్రిషనిస్టుగా శరీరానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించడం నేర్పిస్తున్నా.

– స్వప్న ,యోగా ట్రైనర్

ఎలర్జీ సమస్యకు చెక్ పెట్టా

ఫ్యాషన్‌తో యోగా నేర్చుకున్నా. డిగ్రీ చదవుతున్న సందర్భంలో కాస్త దూరంగా ఉన్నా, నాకు ఎలర్జీ కారణంగా తిరిగి యోగా చేయడం ప్రారంభించా. ఎలర్జీ కారణంగా విపరీతంగా తుమ్ములతో బాధపడ్డా. మెడిసిన్ వాడినా.. ఫలితం లేకుండా పోయింది. ప్రతిరోజూ శ్వాస సంబంధిత యోగా చేశా. మూడు నెలల్లో ఎలర్జీ నుంచి బయటపడ్డా. మరోవైపు ఈవెంట్ మేనేజర్‌గా పనిచేసిన సందర్భంలో ఇంట్లో వాళ్లతో ఒక్క క్షణం కూడా గడిపే అవకాశం లేకుండే. ఒత్తిడితో సతమతమయ్యేదాన్ని. నాకు ఎంతో ఇష్టమైన యోగానే ఉపాధిగా చేసుకున్నా. మా అపార్ట్‌మెంట్‌లో ఉండే మహిళలకు ప్రతిరోజూ గంటసేపు యోగాను నేర్పిస్తున్నా. చాలా మంది పీసీవోడీ, నెలసరి సమస్యలతో వస్తుంటారు. వారికి యోగా చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగారు.

– పావని యోగా ట్రైనర్

ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా

నేను స్కూల్లో ఉన్నప్పుడు మా పీఈటీ సార్ ప్రోత్సాహంలో యోగా నేర్చుకున్నా. పెద్దాయ్యాక చాలా మందిలాగే ఐటీ ఉద్యోగం చేయాలనుకున్నా. నిత్యం మానసిక ఒత్తిడికి గురవుతున్న ఐటీ ఉద్యోగుల మానసిక పరిస్థితి తెలుసుకొని నా నిర్ణయం మార్చుకున్నా. అందుకే ఎంఎస్సీ యోగా చేశా. ఇప్పటివరకు ఐదుసార్లు ఇంటర్ యూనివర్సిటీ యోగా పోటీల్లో పాల్గొన్నా. తెలంగాణ నుంచి 10 సార్లు నేషనల్ యోగా చాంపియన్‌షిప్‌లో పాల్గొని ప్రతిభ చూపారు. మూడేండ్లుగా అమెరికాకు చెందిన 20 మందికి ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తున్నాను. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు సెలబ్రేటీలకు కూడా యోగా నేర్పిస్తున్నా. ప్రస్తుత నా నెల వేతనం రూ. లక్షన్నర. అందరి ఆరోగ్యం కాపాడటంతో పాటు ఆదాయాన్ని కూడా పొందుతున్నా. ప్రస్తుతం సంతోషంగా జీవిస్తున్నా.

– మణికంఠ, యోగా ట్రైనర్

థైరాయిడ్‌తో బాధపడ్డా

నేను రెండేండ్ల నుంచి థైరాయిడ్ సమస్యతో చాలా బాధపడ్డా. నేను వృత్తిరీత్యా డెంటిస్టును. ఇంగ్లిష్ మెడిసిన్ వాడినా కూడా కంట్రోల్ కానీ థైరాయిడ్ సమస్యకు యోగాతో చెక్ పెట్టా. ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకొని ఆరోగ్యవంతంగా ఉన్నాను. నా ఎనిమిదేండ్ల కూతురుకు భవిష్యత్‌లో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడుతూ యోగా శిక్షణనిప్పిస్తున్నా.

– శ్రావ్య

దరఖాస్తులకు ఆహ్వానం

సిటీ బ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 9,10వ తరగతి విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశన్న తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఏడాదికి రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల ఆదాయానికి మించని బీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ఆస్తిపన్ను వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

సిటీ బ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): ఆస్తిపన్ను లక్ష్యాన్ని పూర్తిచేయాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. అడిషనల్, జోనల్, డిప్యూటీ కమిషనర్లతో శుక్రవారం ఆస్తిపన్ను వసూలు, ఫాగింగ్, పూడికతీత అంశాల పై కాన్ఫరెన్స్ నిర్వహించారు. బిల్ కలెక్టర్ లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు ట్యాక్స్ కలెక్షన్ తప్పని సరిగా చేయాలని కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ సర్కిల్ వారీగా సమీక్షించి నిర్దేశించిన లక్ష్యం మేరకు ట్యాక్స్ వసూలు చేయని బిల్ కలెక్టర్ ల పై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలన్నారు.దోమల నివారణ కు చేపట్టే ఫాగింగ్ పై పర్యవేక్షణ కు ఒక వార్డు కు ఒక్క సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేయాలని, రెండు అంత కంటే ఎక్కువ వార్డులకు సూపర్ వైజర్లు నియమించవద్దని హెల్త్ అడిషనల్ కమిషనర్ ఆదేశించారు. జోనల్ సీనియర్ ఎంటరాలజిస్ట్‌లకు ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారు. పార్క్ లలో దోమల ఉత్పత్తి కాకుండా ఫాగింగ్ చేయలన్నారు డీ-సిల్టింగ్ లో కొన్ని సర్కిల్ వెనుకబడి ఉన్న ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ ల పై షోకాజు నోటీసులు జారీచేయాలని సీఈ ని ఆదేశించారు..

అనుదీప్ దురిశెట్టికి ఆత్మీయ వీడ్కోలు

సిటీ బ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి ఖమ్మం బదిలీ అయిన అనుదీప్ దురిశెట్టికి జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆత్మీయ వీడ్కోలు సభ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా ఆయన సమర్థంగా విధులు చేపట్టి, హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, కదివరన్ పలని, డీఆర్‌వో వెంకటాచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

మేడ్చల్, జూన్20(నమస్తే తెలంగాణ): ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లను ఆదేశించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో కలెక్టర్ మను చౌదరి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూముల భూ వివాదం ఆక్రమణలకు గురైన సమస్యలపై న్యాయస్థానాల్లో ఉన్న కేసులు ఏ స్థితిలో ఉన్నాయని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకోన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలను అందించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాశ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

చలాన్ల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు

ఉప్పల్, జూన్ 20: చలాన్ల పేరుతో వాహనదారులను ఇబ్బందులకు గురిచేయొద్దని బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య అన్నారు. ఈ మేరకు చలాన్ల వేధింపులు మానుకోవాలని ఉప్పల్ రవాణా శాఖ అధికారి రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్కూల్ వ్యాన్లు, ఆటోలు సీజ్‌చేస్తే డ్రైవర్లు ఉపాధి కోల్పోతారని, ఆర్థికంగా ఇబ్బందులు పడతారన్నారు. డాక్యుమెంటేషన్ చేయించుకునేందుకు వారికి కొంత సమయం ఇవ్వాలని ఆర్టీఏ అధికారులను కోరారు. రాష్ట్ర కార్యదర్శి మహేశ్ దేశపాక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాండునాయక్, స్కూల్ వ్యాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయికుమార్, కాప్రా ప్రెసిడెంట్ రామాంజీ, భూపతి అశోక్ పాల్గొన్నారు.

ఆక్రమణలు నేలమట్టం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ స్థలంగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న స్థలంలోకి నాన్ ఎగ్జిస్టింగ్ సర్వే నంబర్ 129/104(ఓల్డ్)(403/53న్యూ) పేరుతో వచ్చి వేసిన బ్లూషీట్లను తొలగించాలంటూ స్టీకింగ్ ఆర్డర్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం షేక్‌పేట ఆర్ఐ అనిరుధ్, వీఆర్‌వో శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆర్ఐ భానుచందర్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో 1000 గజాల ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఆక్రమణలు నేలమట్టం చేయడంతో పాటు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ స్థలం ప్రభుత్వానిదే అని, ప్రైవేటు వ్యక్తులు స్థలంలోకి ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి తెలిపారు. ఈ స్థలం విలువ సుమారు రూ. 30కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

ఐదు నెలలుగా వేతనాలు ఇస్తలేరు

ధర్నా చేస్తున్న ఆయమ్మలు

జూబ్లీహిల్స్, జూన్ 20: యూసుఫ్‌గూడ మధురానగర్‌లోని శిశు విహార్ లో ఆయమ్మలకు జనవరి నెల నుంచి వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఎం అనుబంధ సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శిశు విహార్ వద్ద ఆయమ్మలు ఆందోళనకు దిగారు. శిశు విహార్ లో పని చేస్తున్న ఆయమ్మలకు ప్రతి నెలా 7 వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న జీఓ 60 ప్రకారం రూ. 15,600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా వర్తించేలా చూడాలని.. రిటైర్డ్‌మెంట్ బెన్ ఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు, శిశు విహార్ అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్, గౌరవాధ్యక్షుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



రాగి ఆకుపై యోగా చిత్రం

మల్కాజిగిరి, జూన్ 20: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అల్వాల్ కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ ప్రదీప్ కుమార్ రాగి ఆకుపై యోగా చిత్రాన్ని చిత్రీకరించారు. మనస్సు, శరీరాన్ని ఏకం చేసే ఒక సాధనం యోగా దినోత్సవం అని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న సీఎస్ రామకృష్ణారావు

శంషాబాద్ రూరల్, జూన్ 20 : ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శుక్రవారం శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఇటీవల ఓఆర్ఆర్ అవతలివైపు గ్రామాలు జీహెచ్ఎంసీలో విలీనమైనందున ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటీలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. మొదటగా శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శించినట్లు వివరించారు. కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో పైపులైన్లు వేయాలని అందుకు సంబంధించిన బిల్లులను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరత లేకుండా అవసరమైన నిధులను జీపీలు, మున్సిపాలిటీలకు విడుదల చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోత్వాల్‌గూడ రెవెన్యూ పరిధిలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండీఏ ఎకో పార్కును సందర్శించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఇలంబర్తి, హెచ్ఎండీఏ సెక్రటరీ సర్ఫరాజ్ అమ్మద్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, తహసీల్దార్ రవీందర్ దత్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

సర్వేయర్లు సమగ్ర నైపుణ్యం సాధించాలి

సిటీ బ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): లైసెన్స్‌డ్ సర్వేయర్లు శిక్షణలో సమగ్ర నైపుణ్యం సాధించాలని అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో సర్వేయర్లకు జిల్లా సర్వే అధికారి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించగా.. పరీక్షల తీరును అదనపు కలెక్టర్‌తో కలిసి డీఆర్‌వో వెంకటాచారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మే 26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ట్రైనీలు సమగ్ర నైపుణ్యం సాధించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్, అనంత్ రెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, రాజేశ్, విజయ్ కుమార్, రంగయ్య, సర్వేయర్లు పాల్గొన్నారు.

బోనాలకు నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 20: బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భవన్‌లో మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తే అవకాశం ఉందని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నూతన ఆలయాలకు అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రాముయాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు ముందుకు రావాలి

సమాజ సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని ప్రాథమిక స్కూల్లో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్, పెన్సిల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుందని బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. యువకులు వినీత్, జగదీశ్, సాయి విద్యార్థులకు అవసరమైన కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రాము యాదవ్, శ్రీనివాస్, గుత్తి చందు తదితరులు పాల్గొన్నారు.

ఏవోసీ చక్రబంధం నుంచి విముక్తి

మల్కాజిగిరి ప్రజలకు ఏఓసీ రోడ్లలో వాహనాలు వెళ్లడానికి అదనంగా రోడ్లు వేయడానికి ఆమోదం లభించిందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ ఆర్మీ మిలటరీ ఏరియాలలో అదనపు రోడ్లు రామకృష్ణ పురం, ఉత్తమ్ నగర్, మహేంద్ర హిల్స్, ఏఓసీ సెంటర్ల నుంచి కొత్త రోడ్లు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రక్షణ శాఖకు ప్రభుత్వ భూములు ఇచ్చేందుకు సమ్మతి తెలిపారని అన్నారు. సికింద్రాబాద్, తిరుమలగిరి పరిసర ప్రాంతాలకు వెళ్లేందుకు అనుకూలంగా అదనపు రహదారులు త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నారని తెలిపారు.

కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో నిబంధనలు పాటించని స్వీట్‌షాపులు, బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఫుడ్‌సేఫ్టీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులు పలుచోట్ల తనిఖీలు చేపట్టి బేకరీ యజమానులు, వర్కర్లకు పలు సూచనలు చేశారు. బేకరీల్లో కిచెన్ షెడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, స్వీట్లు, కేకుల తయారీలో నాణ్యత పాటించాలన్నారు. ఇప్పటి వరకు 57 బేకరీలను తనిఖీ చేయగా.. చాలా వాటిల్లో నాణ్యత,